ఎవరైతే జ్ఞానాన్ని సంపాదించుకొంటారో, వారు దానిని కేవలం అల్లాహ్ యొక్క ప్రసన్నత కొరకు మాత్రమే దానిని సంపాదించుకోవాలి; అలాగాక ఎవరైతే ఈ లోక ప్రయోజనం కోసం మాత్రమే జ్ఞానాన్ని సంపాదించుకొంటారో, వారు స్వర్గం యొక్క ‘అర్’ఫ’ ను కూడా రుచి చూడరు

అబూ హురైరాహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం
ఇలా పలికినారు: "ఎవరైతే జ్ఞానాన్ని సంపాదించుకొంటారో, వారు దానిని కేవలం అల్లాహ్ యొక్క ప్రసన్నత కొరకు మాత్రమే దానిని సంపాదించుకోవాలి; అలాగాక ఎవరైతే ఈ లోక
ప్రయోజనం కోసం మాత్రమే జ్ఞానాన్ని సంపాదించుకొంటారో, వారు స్వర్గం యొక్క ‘అర్’ఫ’ ను కూడా రుచి చూడరు, అంటే స్వర్గపు సువాసనను కూడా రుచి చూడరు”. [ప్రామాణికమైన హదీథు] [అబూదావూద్, ఇబ్న్ మాజహ్ మరియు అహ్మద్ నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా స్పష్టం చేశారుః “ప్రాథమికంగా షరియహ్ ఙ్ఞానమును నేర్చుకొనుట అనేది కేవలం అల్లాహ్ యొక్క ప్రసన్నత పొందుట కొరకు ఉద్దేశించబడినది; కానీ ఎవరైతే షరియహ్ ఙ్ఞానమును ప్రాపంచిక ప్రయోజనాలు, లాభాలు పొందుట కొరకు, ధనము లేదా హోదా పొందుట కొరకు నేర్చుకున్నట్లయితే అలాంటి వాడు తీర్పు దినమున స్వర్గం యొక్క వాసనను కూడా చూడడు.”

http://www.sunnah.global/hadeeth/te/show/6262